## క్లుప్తంగా

### పోసాని కృష్ణమురళి అరెస్ట్ అక్రమం

**మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు**



**అవనిగడ్డ:** సినీ నటుడు పోసాని కృష్ణమురళి అరెస్ట్ అక్రమమని, రాష్ట్రంలో మినీ ఎమర్జెన్సీ నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ కనుసన్నల్లో రాష్ట్రమంతా రెడ్‌బుక్ పాలన జరుగుతోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ తొమ్మిది నెలల పాలనలో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని దానిని కప్పిపుచ్చుకునేందుకు ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. పోసాని కృష్ణమురళి ఎప్పుడో మాట్లాడిన విషయాలపై ఇప్పుడు అరెస్ట్ చేయడం సరికాదని ఈ అక్రమ అరెస్టను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు.

### పీహెచ్‌సీ, పాఠశాల తనిఖీ



**సొర్లగొంది(నాగాయలంక):** మండల తహసీల్దార్ ముప్పిరిశెట్టి హరినాథ్, ఎంపీడీఓ జె.సీతారామ్ కుమార్ శుక్రవారం మండలంలోని సొర్లగొంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ఓపీ, సిబ్బంది హాజరు రికార్డులను పరిశీలించారు. వైద్య సదుపాయలు, మందులు తదితర అంశాలను వైద్యాధికారి డాక్టర్ తారకేశ్వర్‌ను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మండలంలోని రేమాల వారిపాలెం పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పథకం తీరుతెన్నులను పరిశీలించారు. వంటశాలకు సంబంధించి పలు సూచనలు చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. మండల డెప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి ధ్యాన మందిర వార్షికోత్సవం

**మచిలీపట్నంటౌన్:** నగరంలోని భొజ్జిల్లిపేటలో వేంచేసి ఉన్న శ్రీభూసమేత వేంకటేశ్వరస్వామి వారి ధ్యాన మందిరం ఆరవ వార్షిక మహోత్సవాలు శనివారం ప్రారంభం కానున్నాయి. శనివారం నుంచి ఈ నెల మూడవ తేదీ సోమవారం వరకు నిర్వహించనున్నట్లు ఆలయ భక్త బృందం ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహోత్సవాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, శ్రీ హనుమత్, గరుడ ఆళ్వార్ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమం నిర్వహించనున్నారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపను పాత్రులు కావాలని కోరారు.

### బడ్డీల తొలగింపు



**మచిలీపట్నంటౌన్:** నగరంలోని రోడ్ల మార్జిన్లలో ఉన్న బడ్డీలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బంది శుక్రవారం కూడా తొలగించారు. రోడ్లకు ఇరువైపులా ఎన్నో ఏళ్లుగా వ్యాపారాలు చేస్తున్న చిరు వ్యాపారుల బడ్డీలను తొలగించడంతో ఉపాధి కోల్పోతున్నారు. శుక్రవారం నగరంలోని రామానాయుడుపేట సెంటర్‌తో పాటు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి రోడ్డులో ఉన్న బడ్డీకొట్లను తొలగించారు. కమిషనర్ బాపిరాజు, టీపీఓ శ్రీహరి ప్రసాద్ పర్యవేక్షించారు.

### తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**పెడన:** పట్టణంలోని బ్రహ్మపురంలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడి బీరువాలో దాచిన నగలు, నగదు చోరీ చేసిన సంఘటనపై పెడన పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గూడూరు మండలం కప్పలదొడ్డికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు వుక్కెం భాస్కరరావు పెడన పట్టణంలోని బ్రహ్మపురంలో అద్దెకు ఉంటున్నారు. మూడేళ్లుగా ఉంటున్న ఈయన కుటుంబం ఈ నెల 25న ఇంటికి తాళం వేసి స్వగ్రామైన కప్పలదొడ్డికి వెళ్లారు. మహాశివ రాత్రిని పురస్కరించుకుని గూడూరు మండలం కంకటావకు కుటుంబ సభ్యులతో పాటు వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి ఈ నెల 27న మధ్యాహ్నం బ్రహ్మపురంలోని ఇంటికి చేరుకున్నారు. ప్రధానగేటుకు వేసిన తాళం వేసినట్లుగానే ఉంది కాని ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో అనుమానం వచ్చి లోపలకు వెళ్లి చూశారు. బెడ్‌రూంలోని బీరువా తెరిచి ఉండటంతో పాటు బీరువాలో ఉంచిన నగలు ఐదు ఉంగరాలు, మూడు జతల చెవిజోళ్లు, బటువు, వెండి గిన్నె, వెండి గొలుసులు రెండు, గంధం బరిణి, వెండి కడియాలు, వెంటి పట్టీలు, నగదు రూ.5వేలు కలిపి మొత్తం రూ.4లక్షలకుపైగా చోరికి గురైనట్లు భాస్కరరావు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పెడన ఎస్ఐ జి. సత్యనారాయణ క్లూస్ టీంతో చేరుకుని వేలి ముద్రలు సేకరించారు. కేసు నమోదు చేసిన ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రారంభమైన గ్రామోత్సవం

**కోడూరు:** విశ్వనాథపల్లి అద్దంకి నాంచారమ్మ అమ్మవారి గ్రామోత్సవాన్ని దేవదాయ అధికారులు శుక్రవారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన కొండవీటి వంశీయులు తొలిపూజలు చేసి ఊరేగింపునకు శ్రీకారం చుట్టారు. అమ్మవారి పుట్టింటివారిగా చెప్పబడే గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన భక్తులు నాంచారమ్మకు నైవేద్యాలు సమర్పించారు. అన్నంరాశిని సమర్పించి ఆలయం చుట్టూ ప్రదక్షణలు నిర్వహించారు. అక్కడ నుంచి ఊరేగింపుగా చిన్నఅమ్మవారి కొండవీటి వంశీయుల ఇళ్లకు తీసుకువెళ్లి పూజలు చేశారు. 15 రోజుల పాటు విశ్వనాథపల్లి, కుమ్మరిపాలెం, వి.కొత్తపాలెం, గాబ గ్రామాల్లో అమ్మవారి గ్రామోత్సవం కొనసాగుతుందని ఆలయ అధికారిణి జయశ్రీ తెలిపారు.

# రోడ్లు వేశారు.. మార్జిన్లు మరిచారు.!

- దెబ్బతింటున్న రోడ్ల అంచులు
- ప్రమాదాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**కోడూరు:** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధులతో రూ.కోట్లాది పెట్టి గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లకు మార్జిన్లు వేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎంతో ఆర్భాటంగా సీసీ రోడ్ల నిర్మాణాలను చేపట్టింది. అయితే కూటమి నేతల సిఫార్సు చేసిన రోడ్లకు మాత్రమే అధికారులు అంచనాలు రూపొందించారు. ఈ రోడ్ల నిర్మాణాలకు కాంట్రాక్టర్లుగా కూటమి నేతలే వ్యవహరించి, పనులు నిర్వహించారు.

**మార్జిన్లు వేయకపోవడంతో ప్రమాదాలు**

రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత మార్జిన్లను కూడా సంబంధింత కాంట్రాక్టర్లే నిర్మించాల్సి ఉంది. సీసీ రోడ్డుకు ఇరువైపులా ఎర్ర గ్రావెల్ మట్టిని పోసి రహదారిని పటిష్ఠ పర్చాల్సి ఉంది. అయితే అనేక ప్రాంతాల్లో కాంట్రాక్టర్లు రోడ్లు నిర్మించి, మార్జిన్లు వేయకపోవడంతో ఇప్పటికే నూతన రోడ్ల అంచులు దెబ్బతిన్నాయి. సీసీ రోడ్లను కలుపుతూ గృహాలకు వెళ్లేందుకు ఉండే వీధుల వద్ద కూడా ర్యాంపులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ర్యాంపులు లేకపోవడంతో రోడ్డు మార్జిన దిగే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనచోదకులు వాపోతున్నారు. కొన్ని చోట్ల కాంట్రాక్టర్లు ఎర్ర గ్రావెల్ మట్టి కాకుండా నల్ల మట్టిని మార్జిన్లలో పోసి చేతులు దులుపుకొన్నారు. దీంతో ప్రస్తుతం ఆ మట్టి కుంగిపోయి ప్రమాదభరితంగా మారింది. వర్షా కాలంలో ఈ నల్లమట్టి బురదగా మారి, రోడ్లు అధ్వానంగా మారే అవకాశం ఉంది.

**పట్టించుకోని అధికారులు**

యర్రారెడ్డివారిపాలెం, పిట్టల్లంక, కోడూరు, లింగారెడ్డిపాలెం గ్రామాల్లో సీసీ రోడ్లకు మార్జిన్లు వేయలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పంచాయతీరాజ్ అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్లు తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడుతున్నారు. మార్జిన్లు వేయకుండానే అనేక రోడ్లకు అధికారులు బిల్లులు కూడా చేశారని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సీసీ రోడ్లకు మార్జిన్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



పిట్టల్లంకలో మార్జిన్ వేయకుండా వదిలేసిన సీసీ రోడ్డు



యర్రారెడ్డివారిపాలెంలో మార్జిన్ వెంట అరకొరగా వేసిన నల్లమట్టి



పిట్టల్లంకలోని బావిశెట్టివారిపాలెంలో సీసీ రోడ్డు వెంట ఖాళీగా ఉన్న మార్జిన్

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**పెడన:** శనివారం నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షల కోసం పెడనలో రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజయానంద జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడమే కాకుండా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించనున్నారు. బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎనిమిది గదుల్లో 215 మంది ప్రథమ సంవత్సరం వారు, 165 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. విజయానంద జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు బలిపర్రు గురుకుల పాఠశాల, చెన్నూరు జెడ్పీ హెచ్ఎస్ ప్లస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ కళాశాలలో పరీక్షలకు హాజరుకానున్నారని చీఫ్ సూపరింటెండెంట్, కళాశాల ప్రిన్సిపాల్ రామారావు తెలిపారు. విజయానంద జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 146 మంది మొదటి సంవత్సరం, 81 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఈ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటు గూడూరు మండలం మల్లవోలు జెడ్పీ హెచ్ఎస్ ప్లస్, చెన్నూరు జెడ్పీ హెచ్ఎస్ ప్లస్, బలిపర్రు గురుకుల పాఠశాల, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు పరీక్షలు రాయడానికి హాజరుకానున్నారు.

**చల్లపల్లిలో కేంద్రాలు ఏర్పాటు**

**చల్లపల్లి:** ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు చల్లపల్లి మండలంలో 704 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. చల్లపల్లిలో విజయక్రాంతి, విజయ జూనియర్ కళాశాల రెండు సెంటర్లు ఏర్పాటు చేశారు. ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉదయం 8.30 గంటలలోపు పరీక్షా కేంద్రంలో ఉండాలని ఆయా సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లు పేర్కొన్నారు.

**బంటుమిల్లి:** మండల పరిధిలోని పలు కాలేజీలకు చెందిన 422 మంది విద్యార్థులకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ, వాగ్దేవి జూనియర్ కాలేజీల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ప్రిన్స్‌పాల్ ఎం. జ్యోతి తెలిపారు. అలాగే వాగ్దేవి జూనియర్ కాలేజీనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఇన్‌చార్జి విజయకృష్ణ తెలిపారు.



బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బల్లలపై హాల్‌టికెట్ నంబర్లు వేస్తున్న సిబ్బంది

### ఘనంగా రథోత్సవం

**కృత్తివెన్ను:** మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని కృత్తివెన్ను శివాలయం వద్ద శుక్రవారం భారీ భక్తజనం నడుమ రథోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉమ్మడి కృష్ణా, ఉభయగోదావరి జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అరటిపండ్లతో ప్రత్యేక అలంకరించిన రథంపై శ్రీదుర్గాపార్వతీ సమేత నాగేశ్వరస్వామి, శ్రీరమా సహిత వీరవెంకట సత్యన్నారాయణ స్వామివార్లు కొలువుతీరి ఊరేగారు. ఆలయ పరిసరాలు శివన్నామస్మరణతో మారుమ్రోగాయి. ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు రథోత్సవాన్ని ప్రారంభించారు.



# ఐకమత్యంగా ఉంటేనే లక్ష్య సాధన

**చల్లపల్లి:** అందరూ కలిసి ఐకమత్యంగా ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించి ముందుకు వెళ్లగలమని రామాయాక్స్ టైలర్ అధినేత, యూనియన్ సీనియర్ నాయకుడు విన్నకోట వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక రైతు బజారు వద్ద శుక్రవారం టైలర్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దర్జీలందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. యూనియన్‌ను స్థాపించుకుని ఎప్పటికప్పుడు నూతన సభ్యులకు అవకాశం కల్పించాలని కోరారు. సీనియర్ దర్జీలు విన్నకోట వెంకటేశ్వరరావు, యడ్ల రాము, అంబుల నాగేశ్వరరావులను సన్మానించారు. చల్లపల్లిలోని పలువురు దర్జీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అమీర్‌జాన్ బేగ్, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ నూర్జహాన్, సెక్రటరీగా అబ్దుల్ రజాక్, సభ్యులుగా శ్రీలక్ష్మి, మద్దుకృష్ణ, అబ్దుల్ హుస్సేన్, అంక శ్రీనులను ఎన్నుకున్నారు.

**కోడూరు:** మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్ డే నిర్వహించారు. అసోసియేషన్ మండలాధ్యక్షుడు భూపతి శ్రీనివాసరావు పర్యవేక్షణలో కేక్ కట్ చేశారు.




చల్లపల్లిలో మాట్లాడుతున్న సీనియర్ టైలర్ వెంకటేశ్వరరావు

**మచిలీపట్నంటౌన్:** కోనేరుసెంటర్ సమీపంలో ఉన్న క్లాత్ బజారులో మచిలీపట్నం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం టైలర్స్ డేను నిర్వహించారు. టైలర్స్ సంఘ స్థూపం వద్ద జెండాను ఆవిష్కరించిన అనంతరం కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ షేక్ అచ్చేబా, కార్పొరేటర్ సమతాకీర్తి, టైలర్స్ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ ఇలియాస్ పాషా, మచిలీపట్నం టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లాడి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**మచిలీపట్నంటౌన్/గూడూరు/చల్లపల్లి/పెడన/వెంకటాపురం(మోపిదేవి):** మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో నోబుల్ గ్రహీత సర్ సీవీ రామన్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులచే విజ్ఞాన ప్రదర్శనలు, పలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వక్తలు సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



సీవీ రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఈఓ-2 హరినాథ్ తదితరులు

# ‘ఉద్యోగ విరమణ’ అదృష్టంగా భావించాలి

**జిల్లా ఎస్పీ గంగాధరరావు**

**కోనేరుసెంటర్:** పోలీసుశాఖకు సుదీర్ఘ కాలం పాటు సేవలను అందించి ఆరోగ్యకరమైన వాతావరణంలో పదవీ విరమణ పొందడం అనేది అదృష్టంగా భావించాలని జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు పేర్కొన్నారు. కోడూరు పోలీస్ స్టేషన్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన ఎల్ వీరాంజనేయులు దంపతులను ఎస్పీ శుక్రవారం తన కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 37 ఏళ్ల సర్వీసులో ఎన్నో రివార్డులు అవార్డులతోపాటు ఉత్తమ సేవా పథకాలు అందుకున్న వీరాంజనేయులు పోలీస్ శాఖలోని ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. అడిషనల్ ఎస్పీ వీవీ నాయుడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ బీ సత్యనారాయణ, వీరాంజనేయులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

మచిలీపట్నం మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన అవనిగడ్డ బాలకృష్ణ దంపతులను కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ సీహెచ్ వెంకటేష్ సన్మానించారు. ఈఓపీఆర్డీ ఏ బాలకృష్ణ, ఏఓ డీఆర్‌కే శర్మ, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, మండలం పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు రాధాకృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

**మచిలీపట్నంటౌన్:** నగరపాలకసంస్థలో డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పని చేస్తున్న గువ్వల సాంబశివరావు శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా నగరపాలకసంస్థ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో శుక్రవారం రాత్రి సాంబశివరావు వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో సౌమ్యంగా వ్యవహరిస్తూ మచిలీపట్నం అభివృద్ధికి సాంబశివరావు అంకిత భావంతో సేవలందించడం అభినందనీయమన్నారు. సాంబశివరావు పని తీరు నేటి ఇంజినీర్లకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బాపిరాజు, మాజీ కౌన్సిలర్ శీలం బాబ్జీ, మున్సిపల్ ఎంఈ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీఈ సాంబశివరావు దంపతులను పేర్నినాని సత్కరించారు.

**గూడూరు:** గూడూరులోని ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన షేక్ ఆలీని శుక్రవారం గూడూరు జామియా మసీదులో ముస్లిం సోదరులు సత్కరించారు. హాఫిజ్ షోయబ్ మొహమ్మద్, అబ్దుల్ సలీమ్, మొహమ్మద్ బషీర్, జమాల్ బేగ్, నూరుల్లా, ఏజాస్, నిర్గన్‌షా, జన్ను, హమీద్, మీరా పాల్గొన్నారు.

**నాగాయితిప్ప(మోపిదేవి):** సేవా కార్యక్రమాలకు ఉద్యోగ విరమణ అడ్డుకారాదని అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మండలంలోని నాగాయితిప్ప యూపీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన కొమ్మినేని ఉమామహేశ్వరావును శుక్రవారం ఆయ న సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ ఉమామహేశ్వరావు ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. మండల పార్టీ కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరావు, జిల్లా కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**నాగాయలంక:** స్థానిక మండల పరిషత్ అధికారిగా పనిచేస్తున్న జె.సీతారామ్‌కుమార్ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ ఉద్యోగులు, పంచాయతీరాజ్ సిబ్బంది ఆధ్వర్యంలో వీడ్కోలు సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ డెప్యూటీ సీఈఓ డాక్టర్ సీహెచ్ ఆనందకుమార్ మాట్లాడుతూ ఎంపీడీఓ సేవలను అభినందించారు.



పదవీ విరమణ పొందిన వీరాంజనేయులు దంపతులను సన్మానించిన ఎస్పీ గంగాధరరావు



విశ్రాంత ఉపాధ్యాయుడు ఉమామహేశ్వరావును సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమేష్‌బాబు

### • వైభవంగా బ్రహ్మోత్సవాలు



పెదకళ్లేపల్లి ఉత్సవాల్లో రాక్షస సంహారం చేస్తున్న దేవతలు



దుర్గామాత విశ్వరూపం

పెదకళ్లేపల్లి శ్రీ దుర్గా, పార్వతీ సమేత నాగేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్వామివారికి ప్రత్యేక పూజలు, నిత్యబలిహరణ, గ్రామోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. – పెదకళ్లేపల్లి(మోపిదేవి)

### డాక్టర్ హారికకు సన్మానం

**పెదకళ్లేపల్లి(మోపిదేవి):** మండలంలోని పెదకళ్లేపల్లి పీహెచ్‌సీలో గత ఐదు ఏళ్లుగా విశేష సేవలు అందించి బదిలీపై వెళుతున్న డాక్టర్ కే హారికను గ్రామసర్పంచ్ అరజా సంధ్యారాణి సన్మానించారు. పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడారు. అలాగే శ్రీ దుర్గా నాగేశ్వరస్వామివారి వార్షిక బ్ర హ్మోత్సవాల్లో భాగంగా పెదకళ్లేపల్లి కృష్ణానది వద్ద ఏర్పాటు చేసిన ఆర్సీ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. వైద్య సిబ్బంది, గ్రామస్తులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### క్యాట్‌లో విద్యార్థుల ప్రతిభ

**చల్లపల్లి:** రాష్ట్ర స్థాయిలో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ రెండవ లెవల్లో చల్లపల్లి శ్రీచైతన్య స్కూల్‌కు చెందిన ఐదుగురు విద్యార్థులు నగదు అవార్డుకు ఎంపికైన నట్లు ప్రిన్సిపాల్ డి.సురేష్ తెలిపారు. వీరికి శుక్రవారం నగదు, ప్రశంసా పత్రాలు, మెడల్స్‌ను శుక్రవారం అందజేశారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**గూడూరు:** విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై గూడూరు సెంటరులో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గుండా ప్రసాద్ అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై గూడూరు నుంచి పటాన్‌పేట వెళ్తున్నాడు. అదే సమయంలో విజయవాడ నుంచి గూడూరు మీదుగా భీమవరం వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ప్రసాద్‌ను మచిలీపట్నం తరలించి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. గూడూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంక్షిప్త వార్తలు

**సకాలంలో పెన్షన్లు పంపిణీ చేయాలి**

**ఘంటసాల:** అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో పెన్షన్లు పంపిణీ చేయా లని ఎంపీడీవో డీ సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సుబ్బారావు మాట్లాడుతూ ఘంటసాల మండలంలోని 13 గ్రామ సచివాలయాల పరిధిలో 6,945 మంది వివిధ పెన్షనర్లు ఉండగా రూ.2,88,60,000లు పెన్షన్లు పంపిణీ చేసే ఉద్యోగులకు అందించడం జరిగిందన్నారు. ఉదయం ఏడు గంటల నుంచే పంపిణీ చేయాలని ఆదేశించారు.

**రసాయన మందులతో తెగుళ్లు**

**ఘంటసాల:** మినుము పంటలో అధిక మోతాదులో రసాయన మందులు పిచికారి చేయడం వల్ల పేనుబంక, ఎర్రనల్లి ఉధృతి పెరుగుతుందని ఘంటసాల కేవీకే సమన్వయ కర్త డాక్టర్ డి.సుధారాణి అన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు ఘంటసాలతో పాటు పలు మండలాల్లో శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ నిర్దేశించిన మోతాదులోనే మందులను పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు.

**ఎక్సైజ్ అధికారుల దాడులు**

**గూడూరు:** మండలంలో సారా తయారు చేస్తున్నట్లు పక్కా సమాచారంతో మచిలీపట్నం ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులు పట్టుబడ్డారు. రామానుజవత్తర్లపల్లిలో 210 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించిన అధికారులు మురాల ఈశ్వరరావు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. అలాగే పోసినవారిపాలెంలో 300 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి అమృత నాగరాజు అనే వ్యక్తిని అరెస్టు చేశారు. దాడుల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం రామశేషయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

**సంపటాలమ్మ తల్లి వార్షికోత్సవాలు**

**చల్లపల్లి:** చల్లపల్లి గ్రామ దేవత శ్రీసంపటాలమ్మ తల్లి 26వ వార్షిక మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిచారు. ఉదయం గోపూజ, అమ్మవారికి అభిషేకం, కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారి పుట్టింటివారు, ఆల య కమిటీ సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

**గ్రీన్ అంబాసిడర్లకు శిక్షణ తరగతులు**

**చల్లపల్లి:** చల్లపల్లి తరిగోపుల ప్రాంగణంలోని సంపద తయారీ కేంద్రం వద్ద శుక్రవారం చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాలకు చెందిన గ్రీన్ అంబాసిడర్లు, క్లాప్ మిత్రాలు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. డీపీఓ వీ సీతారామయ్య మాట్లాడుతూ తడి-పొడి చెత్తను వేరుచేయడంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సేకరించిన చెత్తను వర్మీ కంపోస్టు తయారు చేసి సంపదను సృష్టించవచ్చని పేర్కొన్నారు.


## సాక్షి క్లాసిఫైడ్స్

**AUTO MOBILE**

**VEHICLE FOR SALE**

■ Toyota Innova 2.5G E4 BS IV 8S, 2016 model. AP 39UF 7797. Vehicle for Sale. ✆ 98851 40988, 95500 93624

**EDUCATION**

■ శ్రీనివాస కెరీర్స్ ఎడ్యుకేషన్స్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

**REAL ESTATE**

**LAND FOR SALE**

■ నూజివీడు To మైలవరం బైపాస్ ఫేసింగ్‌తో అమరావతి ORR కి అతి చేరువలో 3 ఎకరముల కమర్షియల్ ల్యాండ్ అమ్మకమునకు కలదు. ✆ : 96667 19777

**గమనిక**

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ... ప్రకటనదారులు ... బ్యాంక్ అకౌంట్లు ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**PLOT FOR SALE**

■ 100 చ॥గజాలు 1,50,000/- మాత్రమే 10 ఎర్రచందనం మొక్కలతో అద్దంకి దగ్గరలో పూర్తి డవలప్‌మెంట్స్. స్పాట్ రిజిస్ట్రేషన్. ఇన్‌స్టాల్‌మెంట్ సౌకర్యం కూడా కలదు ✆ 89851 39888

**SERVICES**

**BUSINESS SERVICES**

■ Wanted Dealers: Angel Paints డిస్ట్రిబ్యూషన్ చేయుటకు ఉమ్మడి కృష్ణా జిల్లా లోని అన్ని నియోజకవర్గాల వారిగా డీలర్ షిప్ కొరకు సంప్ర॥ 89771 51387, 8790178969.

**GOLD FINANCE**

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

**WANTED**

■ విజయవాడలో సెక్యూరిటీ గార్డ్స్ (స్త్రీ/పు) ఇంట్లో పెద్దవారిని చూసుకొనుటకు (మగ) వర్కర్స్, అనుభవం గల టెలీకాలర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ కావలెను. ✆ 82978 71276

■ క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమాస్తాలుగా పని చేయుటకు 10th ఆపై చదివి 30 సం॥ లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర: Ph No: 888 632 4444

■ పోరంకి- నిడమానూరు రోడ్డులో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age: 35-45 సం॥, జీతం: 16,000/- 12 గం॥ డ్యూటీ, అర్హత 10th క్లాస్. ✆ 91545 19158

■ ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ నందు పని చేయుటకు సెక్యూరిటీ గార్డులు (మగ/ఆడ) 10th పాస్ మరియు వార్డ్ బాయ్స్ కావలెను. Age: 25 to 45 సం॥. ✆ 96782 38825

■ Lady Teachers needed for a School in Poranki, Vijayawada. Salary: 24000/- to 28000/- Qualifications: M.Sc, MA, B.Tech, B.Sc. Please do not call send your details via whatsapp ✆ 85230 58441

■ Wanted Female Exp. Tele Callers, Qly: Inter / Deg / PG. Salary: Up to 18 K + Incts + Bonus. Vijayawada. ✆ 99080 98305, 70933 19488

■ అల్ట్రాటెక్ సిస్టమ్స్‌లో పనిచేయుటకు లేత్‌మిషన్ టర్నర్స్, ఫిట్టర్స్, వెల్డర్స్, టెక్నికల్ సూపర్‌వైజర్స్, డ్రాఫ్ట్‌మెన్స్, మెకానికల్ ఇంజనీర్స్ కావలెను. సంప్ర. ✆ 96421 17517

■ ప్రభుత్వ కాడు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి (స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు, ఫ్రీ రూం+భోజనం. HYD. 9847197696

■ త్రినేత్ర హోంకేర్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ :18K. , Ph : 8520980099, 8520874499

